# కరీంనగర్‌లో చెల్లని పొన్నం.. హుస్నాబాద్‌లో చెల్లుతడా?

- వొడితల సతీశ్‌కుమార్ వల్లే హుస్నాబాద్ అభివృద్ధి
- నియోజకవర్గానికి రూ.9వేల కోట్లు
- అందులో అభివృద్ధికే 5,640 కోట్లు
- సంక్షేమానికి 3,427 కోట్లు
- సతీశ్ మళ్లీ గెలిస్తే అభివృద్ధి జాతరే
- కిక్కిరిసిన ముల్కనూర్ చౌరస్తా..
- ముల్కనూర్ రోడ్‌షోలో మంత్రి కేటీఆర్
- గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం


భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్

'తన సొంత నియోజకవర్గం కరీంనగర్‌లో ఏపనీ చేయలేదన్న కారణంతో తిరస్కరించబడి చెల్లని రూపాయిగా మారిన పొన్నం ప్రభాకర్ ఇప్పుడు హుస్నాబాద్‌లో చెల్లుతడా?' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ చౌరస్తాలో హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌తో కలిసి బుధవారం సాయంత్రం నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. సౌమ్యుడు, మంచి వ్యక్తి అయిన సతీశ్‌కుమార్, హుస్నాబాద్ నియోజకవర్గానికి ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. రూ.9వేలకోట్లకు పైగా నిధులతో నియోజకవర్గాన్ని బాగు చేసిన సతీశ్‌ను మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి జాతరేనని స్పష్టం చేశారు.

భీమదేవరపల్లి, నవంబరు 22: పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గం కరీంనగర్ అని, అక్కడ చెల్లని రూపాయిలా మారిన ఆయన, హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎలా చెలుతాడు? అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ చౌరస్తాలో హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌తో కలిసి బుధవారం సాయంత్రం నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. సౌమ్యుడు, మంచి వ్యక్తి అయిన సతీశ్‌కుమార్, హుస్నాబాద్ నియోజకవర్గానికి ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో రూ.9వేల కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టించాడని చెప్పారు. ఇందులో రూ.5,640 కోట్లు అభివృద్ధి పనుల కోసం, రూ.3,427కోట్లు సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించారని తెలిపారు. స్కూల్‌కు వెళ్లిన విద్యార్థి ప్రోగ్రెస్ కార్డు మాదిరిగానే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కార్డును మీ ముందు ప్రదర్శిస్తున్నానని చెప్పారు. వీటిలో ఏవైనా అమలుకానివి ఉన్నాయా చూసుకోవాలని సూచించారు. రూ.2700 కోట్లతో నిర్మించిన గౌరవెల్లి ప్రాజెక్టు మరికొద్ది రోజుల్లో వినియోగంలోకి వస్తుందన్నారు. ఇప్పటికే రెండుసార్లు ట్రయల్ రన్ పూర్తయిందన్నారు. ఒకప్పుడు కరువు కాటకాలతో అల్లాడిన హుస్నాబాద్ ప్రాంతం రానున్న రోజుల్లో పచ్చలహారంగా మారుతుందన్నారు.

### 24గంటల కరెంటు కావాల్నా.. మూడు గంటలా?

కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో 95శాతం బీద రైతులే ఉన్నారని, వారికి 24గంటల కరెంటు వృథా అని రైతులను అవమానకరంగా మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో ఎక్కడైనా వ్యవసాయానికి 10హెచ్‌పీ మోటార్ వినియోగించే రైతు ఉన్నాడా అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. 'మూడు గంటల కరెంటుతో మూడెకరాలు పండించే రైతులు మీ వద్ద ఉన్నారా' అని రైతులను అడిగి సమాధానం రాబట్టారు. 'మీకు వ్యవసాయానికి 24గంటల విద్యుత్ కావాల్నా, కాంగ్రెస్ అంటున్నట్లు 3గంటలా ఆలోచించుకోవాలి' అని సూచించారు.

### దళారీ వ్యవస్థను అంగీకరిస్తారా?

'ఇక కాంగ్రెస్ మరో నాయకుడు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మేము అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామంటున్నడు. కేసీఆర్ ప్రభుత్వం రైతుల భూములకు రక్షణగా ధరణిని తీసుకొచ్చి పకడ్బందీగా రెవెన్యూ చట్టాలను అమలు చేస్తుంటే ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు ధరణిని తొలగించి మళ్లీ పటేల్, పట్వారీ, దళారీ వ్యవస్థలను ముందుకు తీసుకొస్తామని బాహాటంగా ప్రకటించండి విడ్డూరంగా ఉంది.. ఈ వ్యవస్థను మీరు అంగీకరిస్తారా?' అని జనాలను అడిగారు. 'రైతుబంధు పేరిట డబ్బును వృథా చేస్తున్నారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నారు, ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు డబ్బును మీరు వ్యవసాయ పెట్టుబడి కోసం వినియోగించుకోవడం లేదా?' అని రైతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ముక్తకంఠంతో నినదించారు.

### జనరేటరో.. ఇన్వర్టరో లేకుండా వ్యాపారం జరిగిందా?

సమీపంలో ఉన్న దుకాణదారులను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ '2014 కంటే ముందు జనరేటరో, ఇన్వర్టరో లేకుండా మీరు వ్యాపారం చేయగలిగిన్రా? అని అడిగారు. ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో రూ. 15లక్షలు వేస్తానన్న ప్రధాన మంత్రి ఎక్కడికి పోయారని విమర్శించారు. బండి పోతే బండి, గుండు పోతే గుండు హామీలు గుప్పించిన బండి సంజయ్ ఇప్పుడు ఏ మూలలో ఉన్నాడని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌ను కేవలం రూ.400కే ఇస్తుందని హామీ ఇచ్చారు. వృద్ధులకు పింఛన్‌ను రూ.5వేలకు చేర్చుతామని వివరించారు. దివ్యాంగులకు సైతం రూ.6వేలు ఇస్తామన్నారు. 18ఏండ్లు నిండిన మహిళలకు సౌభాగ్యలక్ష్మి పేరిట ప్రతి నెలా రూ.3వేలు ఇస్తామన్నారు. జనవరి, ఫిబ్రవరిలోనే కొత్త రేషన్ కార్డులు అందించి ప్రతి తెల్లరేషన్ కార్డుపై ఉచితంగా సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. తెల్లకార్డు ఉన్న వాల్లందరికీ రైతుబీమా తరహా కేసీఆర్ బీమా అమలు చేస్తామన్నారు.

### కాంగ్రెసోళ్లు పగటికలలు కంటున్నారు : మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

అధికారంలోకి వస్తామని కాంగ్రెసోళ్లు పగటికలలు కంటున్నారని, వారి ఆశలన్ని కలలుగానే మిగిలిపోతాయని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రగతిపథంలో పయనించడం నిజం కాదా అని మీరే జవాబు చెప్పాలని ప్రజలను అడిగారు. బంగారు తెలంగాణను ఢిల్లీ నాయకుల చేతుల్లో పెట్టి బలవుదామా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మవద్దని సూచించారు. కేసీఆర్‌ను మూడో సారి సీఎం చేయాలని, సౌమ్యుడు సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### గెలిపిస్తే మరింత అభివృద్ధి : ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

'9వేల కోట్ల రూపాయలతో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సాధ్యమైనంత రీతిలో అభివృద్ధి చేశా. ఈ ప్రాంత చిరకాల వాంఛ గౌరవెల్లి ప్రాజెక్టు దాదాపు పూర్తి కావచ్చింది. ఈ ప్రాజెక్టుతో లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుంది. సీఎం కేసీఆర్ పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం అందని గడపలేదు. ప్రతిపక్షాల మాయలో పడొద్దు. నన్ను రెండుసార్లు ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు. మీ మాటను జవదాటకుండా తొమ్మిదిన్నరేళ్లు నిష్పక్షపాతంగా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డా. మరోసారి ఆశీర్వదించి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలి' అని అభ్యర్థించారు.


నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

CHANGE OF NAME


★ I, PADAMATINI ROJA RANI, W/o. Srinivas, R/o. 3-6, Parpally, Kotapally, Mancherial, TS. Changed My Name as PADAMATINTI ROJARAANI, W/o. Srinivas.
NT-313021

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.








# ప్రేమజంట ఆత్మహత్య

- మూలవాగు ఒడ్డున మృతదేహాలు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు

కోనరావుపేట, నవంబర్ 22: కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం లేదనా?.. మరే ఇతర కారణాలో తెలియవు కానీ, ఓ ప్రేమ జంట పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాదకర ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి, కనగర్తి గ్రామాల మధ్యలో ఉన్న మూలవాగు ఒడ్డున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన సామల్ల లక్ష్మీనారాయణ, ఇంద్ర దంపతులకు కొడుకు శ్రీధర్ (20), కూతురు నవీన ఉన్నారు. వీరు 13 ఏండ్ల క్రితమే బతుకుదెరువు కోసం తంగళ్లపల్లి మండలంలోని టెక్స్‌లైట్ పార్క్‌కు వెళ్లి జీవిస్తున్నారు. శ్రీధర్ టెక్స్‌టైల్ పార్కులో ఐటీ డిజిల్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. అలాగే, అదే మండలంలోని ఒబులాపురం గ్రామానికి చెందిన సెల్ల రాజు, రేణుక దంపతులు లక్ష్మీనారాయణ ఇంటి పక్కనే నివసిస్తున్నారు. ఈ క్రమంలో వీరి కుమార్తె సెల్ల సంధ్య(17) ఇంటర్మీడియట్ సెంకడియర్ చదువుతుండగా, శ్రీధర్, సంధ్య ఒకరినొకరు కొన్ని రోజులుగా ప్రేమించుకుంటున్నారు. దీంతో ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు పలుమార్లు వీరిని మందలించారు. దీంతో వారు మంగళవారం ఇంటి నుంచి వెళ్లిపోయారు. సంధ్య కనిపించక పోవడంతో కుటుంబ సభ్యులు తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బుధవారం ఉదయం వేములవాడ పట్టణంలోని సాయిరక్ష దాబా ప్రాంతంలో ఇరువురి బ్యాగ్, సెల్‌ఫోన్లను పోలీసులు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. కాగా, మామిడిపల్లి మూలవాగు ఒడ్డు వద్ద అటుగా వెళ్లిన గొర్రెల కాపారులకు వేర్వేరుగా పడి ఉన్న సంధ్య, శ్రీధర్ మృతుదేహాలు కనిపించగా, స్థానికులకు సమాచారం ఇచ్చారు. వారు పోలీసులకు తెలపడంతో ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి అక్కడికి చేరుకుని మృతుదేహాలను పరిశీలించి వివరాలు సేకరించారు. మామిడిపల్లి మూలవాగు బ్రిడ్జి వద్ద బైక్ ఉంచి కొద్ది దూరం నడిచి వెళ్లి, అక్కడ వీరిద్దరూ పురుగుల మందు తాగినట్లు గుర్తించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాలను సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు.

# రాజన్నకు రికార్డు స్థాయిలో ఆదాయం

వేములవాడ టౌన్,నవంబర్ 22 : వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి హుండీ ఆదాయం కోటి 7 లక్షల 48 వేల 515 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ వెల్లడించారు. బుధవారం రాజన్న ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై నిర్వహించిన ఈ హుండీ లెక్కింపులో 227 గ్రాముల బంగారం, 6 కిలోల 600 గ్రాముల వెండి సమకూరినట్లు ఈ ఆదాయం కేవలం 15 రోజులది మాత్రమేనని వారు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు , పర్యవేక్షకులు,ఆలయ ఇన్స్‌పెక్టర్స్ ,ఔట్‌సోర్సింగ్ సిబ్బంది,రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.